క్లుప్తంగా

పండుగ వేళ.. కిక్కిరిసిన రోడ్లు



ట్రాఫిక్ క్లియర్ చేస్తున్న పోలీసులు

చెన్నూర్: పట్టణంలోని ప్రధాన రహదారుల తో దీపావళి పండగ వేళ జనం కిక్కిరిసిపో యింది. ఆదివారం లక్ష్మీ పూజ, సోమవారం కేదారి నోములు ఉండడంతో పూజ సామగ్రి కొనుగోలు చేసేందుకు గ్రామీణవాసులు పెద్ద ఎత్తున రావడంతో గాంధీచౌక్, రాజీవ్‌రోడ్డు లో గంటల తరబడి ట్రాఫిక్ జామ్ అయ్యిం ది. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు రాజీవ్‌రోడ్డు, గాంధీచౌక్‌లలో ట్రాఫిక్ క్లియర్ చేశారు.

'బెదిరింపులకు పాల్పడటం సరికాదు'

జైపూర్: కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న మండల ప్రజాప్రతినిధులు, నాయకులను స్థానిక ఎమ్మెల్యే బాల్క సుమన్ బెదిరింపులకు పాల ్పడుతూ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని, ఓటమి భయంలో ఆయన మాట్లా డుతున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రిక్కుల శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు ఎండీ ఫయాజ్ తెలిపారు. జైపూర్ మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసి న సమావేశంలో ఆయా గ్రామాల సర్పంచ్ లు, పార్టీల చేరిన నాయకులతో కలిసి మాట్లా డారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంపై ప్రజల్లో నమ్మ కం పోయిందని, ప్రజల నుంచి వస్తున్న వ్యతి రేకతతో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకు లు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారే తప్పా, వారిని ఎలాంటి ప్రలోభాలకు గురిచేయడం లేదన్నారు. చెన్నూర్‌లో కాంగ్రెస్ జెండా ఎగు రవేయడం ఖాయమని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మాజీ జెడ్పీ టీసీ చల్ల సత్యనారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

దీపావళికి దీపాంతలు రెడీ



దీపాంతలు కొనుగోలు చేస్తున్న ప్రజలు

నెన్నెల: దీపావళి పండుగ సందర్భంగా ప్రతి ఇంటా కొవ్వొత్తులు, నూనె పోసి దీపాంతల తో దీపాలు వెలిగించడంతో పాటు టపా కాయలు కాల్చడం ఆనవాయితీగా వస్తోంది. పట్టణం నుంచి దిగుమతి చేసుకొని వ్యాపారు లు దీపాంతలను అమ్ముతున్నారు. డిజైన్ లను బట్టి డజన్ దీపాంతలకు రూ.50 నుంచి రూ.100 అమ్ముతున్నారు. వీటితో పాటు విద్యుత్ వెలిగే దీపాలను సైతం మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. గతేడాది కంటే ఈ ఏడాది దీపాంతల రేట్లు పెరిగాయని కొను గోలుదారులు పేర్కొంటున్నారు.

రేవంత్‌రెడ్డి సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

కాసిపేట: బెల్లంపల్లి పట్టణంలో శనివారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నిర్వ హించిన బహిరంగసభకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. నాయకులు, కార్యకర్త లు వాహనాలలో, మోటర్ సైకిల్ ర్యాలీలతో సందడిగా సభకు తరలివెళ్లారు. సోమగూడెం నుంచి సైతం జనం తరలివెళ్లగా మాజీ ఎంపీ టీసీ ఆడప పాపయ్యతో పాటు పలువురు నాయకులు కాంగ్రెస్‌లో చేరారు.

భీమిని: కన్నెపల్లి, భీమిని మండలాల నుంచి శనివారం భారీగా ప్రజలు బెల్లంపల్లికి తర లివెళ్లారు. కన్నెపల్లి మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాదవరపు నర్సింగ రావు, కన్నెపల్లి, భీమిని మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు పప్పుల రామాంజనేయ, గాదం లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో భారీగా బస్సు ల్లో , ఆటోల్లో, బైక్‌ల ద్వారా తరలివెళ్లారు.

పిచ్చిమొక్కలు తొలగించరూ..!



దండేపల్లి: మండలంలోని తాళ్లపేట నుంచి గొల్లగూడకు వెళ్లే దారిలో సీసీ రోడ్డుకూ ఇరు వైపులా పిచ్చిమొక్కలు మొలిశాయి. మొక్క లు రోడ్డును కప్పి వేయడంతో రోడ్డు ఇరుకు గా కనిపిస్తుంది. పంచాయతీ సిబ్బంది స్పం దించి పిచ్చి మొక్కలు తొలగించాలని స్థానికు లు కోరుతున్నారు.

ట్రాఫిక్ కష్టాలు..!

- జంక్షన్ల వద్ద పనులతో ప్రజల ఇబ్బందులు
- రోడ్లు వెడల్పు చేయకుండా ఇతరత్రా పనులు..
- రోడ్డు డివైడర్ ఎత్తు పెంపు పనులు ఇప్పుడే..
- ట్రాఫిక్‌జామ్, దుమ్ముతో నానా అవస్థలు



వెంకటేశ్వర థియేటర్ జంక్షన్ వద్ద అస్తవ్యస్తంగా వాహనాల రాకపోకలు



కొనసాగుతున్న జంక్షన్ పనులు

మంచిర్యాలటౌన్: పట్టణంలో జంక్షన్ల అభివృద్ధి పనులతో పాటు, రోడ్డు మధ్య ఉన్న డివైడర్ ఎత్తు పెంచే పనులన్నింటినీ ఒకేసారి చేపడుతుండడం తో వాహనదారులు ట్రాఫిక్ సమస్యతో తీవ్ర ఇ బ్బందులు పడుతున్నారు. ఎన్నికల సమయం కావడంతో ఇప్పటికే నామినేషన్ల దాఖలుకు, ఆ తరువాత ఎన్నికల ప్రచారం కోసం పట్టణంలో పె ద్ద ఎత్తున ర్యాలీలను చేపడుతున్నారు. పార్టీ కార్య కర్తలతో పాటు, సాధారణ ప్రజలు రోడ్డు పనుల తో ఇరుకుగా మారుతున్న రోడ్లపై వెళ్లలేని పరి స్థితి. పట్టణ ప్రజలతో పాటు, జిల్లా కేంద్రానికి పనుల నిమిత్తం వచ్చేవారు, మంచిర్యాల మీదు గా కుమురంభీం జిల్లా, పెద్దపల్లి జిల్లా, మహా రాష్ట్రకు వెళ్లే వాహనదారులు ఇబ్బందులు పడుతు న్నారు. జంక్షన్ల అభివృద్ధి పనులతో పాటు, రోడ్డు వెడల్పు పనులను చేపడుతున్నారు. ఇందుకోసం డ్రెయినేజీ నిర్మాణ పనుల కోసం తవ్వకాలు చేప ట్టి, ఇసుక, కంకర, బేస్‌మెంట్ రాళ్లను వేస్తుం డడంతో వాహనాలు వెళ్లడం కష్టంగా మారి, ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది.

ఇబ్బందులు లేకుండా చూస్తాం



జంక్షన్ల నిర్మాణం పనులు వేగంగా పూర్తి చేసేలా చేపడుతున్నాం. లక్ష్మీ థియేటర్ చౌరస్తా వద్ద దాదాపుగా పూర్తి కాగా, వెంకటేశ్వర థియేటర్ చౌరస్తాలో పనులు కొనసాగు తున్నాయి. ఇక్కడే రోడ్డు వెడల్పు కోసం డ్రెయినేజీ నిర్మాణం చేపట్టడం వల్ల కొం త ట్రాఫిక్‌కు ఇబ్బందిగా ఉంది. పది రోజుల్లో పనులను పూర్తి చేసి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తాం. అన్ని జంక్షన్ల పనులను పదిహేను రోజుల్లో పూర్తి చేసి, జంక్షన్ల చుట్టూ రోడ్డు వెడల్పు పనులు పూర్తయ్యేలా చేపడుతున్నాం.

\- మధుకర్, మున్సిపల్ ఇంజినీర్

ఎన్నికల సమయం.. హడావుడి

ఈ నెల 30వ తేదీన అసెంబ్లీ ఎన్నికలను నిర్వ హిస్తుండడంతో అన్ని రాజకీయ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు ప్రచారాన్ని నిర్వహిస్తు న్నారు. ఓ వైపు ఎన్నికల ప్రచారంతో పట్టణం లో ర్యాలీలను నిర్వహిస్తుండగా, జంక్షన్ల అభి వృద్ధి పనులు, జంక్షన్ల చుట్టూ రోడ్డు వెడల్పు పనులను చేపడుతుండడంతోనే ట్రాఫిక్‌కు ఇబ్బందిగా మారుతోంది. ఎన్నికల సమయా నికి జంక్షన్ల పనుల్నింటినీ పూర్తి చేయాలనే అధికారులు హడావుడిగా పనులు చేస్తున్నారు. ఈ ఏడాది మార్చి నెలలో రూ.4కోట్లతో ఐబీ చౌరస్తా, వెంకటేశ్వర థియేటర్ చౌరస్తా, బెల్లం పల్లి చౌరస్తా, లక్ష్మీ థియేటర్ చౌరస్తాలలో జం క్షన్ల అభివృద్ధి పనులను ప్రారంభించారు. డిజైన్లు మార్పు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పను లు ఆలస్యంగా మొదలయ్యాయి. నాలుగు జం క్షన్ల వద్ద సర్కిళ్లను నిర్మించి, రోడ్డు వెడల్పు పనులను చేపట్టకపోవడంతోనే ఏడు నెలలుగా ప్రజలు ట్రాఫిక్‌తో ఇబ్బందులు పడుతున్నారు. లక్ష్మీ థియేటర్ చౌరస్తా వల్ల జంక్షన్ కోసం నిర్మించిన సర్కిల్‌ను ఢీకొని ఇద్దరు ద్విచక్ర వాహనదారులు ఇప్పటికే మృతిచెందగా, పలువురు ప్రమాదంలో గాయపడ్డారు. నిధు లున్నా, పనులు చేయడంలో ఆలస్యం వల్ల ప్రజలు గత 8నెలలుగా ఇబ్బందులు పడు తూనే ఉన్నారు. ఇదే సమయంలో ఐబీ చౌరస్తా నుంచి ఏసీసీ వరకు పబ్లిక్ హెల్త్ డిపార్టుమెంట్ వారు రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్ ఎత్తు పెం పు నిర్మాణ పనులను చేపడుతున్నారు. దీంతో డివైడర్ పక్కనే ఇసుక, కంకర వేయడం వల్ల వాహనదారులకు ప్రమాదకరంగా మారింది. జంక్షన్ల అభివృద్ధికి నిధులు సరిపోవడం లేదని రూ.4కోట్లకు అదనంగా మరో రూ.35లక్షలను కేటాయించినా పనులు పూర్తికావడంలో ఆల స్యం జరుగుతోంది.





డ్రెయినేజీ నిర్మాణంతో ప్రమాదకరంగా...

నివాస ప్రాంతాల్లో రెడ్‌మిక్స్ యూనిట్

- దుమ్ముతో అనారోగ్యం పాలవుతున్న కాలనీ వాసులు
- రెడ్‌మిక్స్ యూనిట్‌ను తరలించాలని వేడుకోలు



పట్టణంలో విద్యుత్ సబ్‌స్టేషన్ వెనుక ఏర్పాటు చేసిన రెడ్‌మిక్స్ యూనిట్

చెన్నూర్: మున్సిపాలిటీ పరిధిలోని విద్యుత్ సబ్‌స్టే షన్ సమీపంలో రెడ్‌మిక్స్ యూనిట్ ఏర్పాటు చేశా రు. నిత్యం సిమెంట్, కాంక్రీట్, ఇసుక మిక్స్ చేస్తుం డడంతో దుమ్మూధూలితో ఇబ్బంది పడుతున్నా మని సమీపంలోని కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజారోగ్యానికి బంగం వాటిల్లకుండా ఏర్పాటు చేయాల్సిన రెడ్‌మిక్స్ యూనిట్‌ను నివాస ప్రాంతాల్లో ఏర్పాటు చేయడంతో మండి పడు తున్నారు. మున్సిపల్ పరిధిలో అనుమతి లేకుండా రెడ్‌మిక్స్ యూనిట్ ఏర్పాటు చేసి ప్రజలను అనారోగ్యానికి గురిచేస్తున్నా, అధికారులు పట్టించు కోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి యూనిట్‌ను తరలిం చాలని, లేనట్టైతే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని కాల నీవాసులు హెచ్చరిస్తున్నారు.

కాంగ్రెస్‌కు సీనియర్ల రాజీనామా

భీమారం: కాంగ్రెస్ పార్టీకి, సభ్యత్వానికి పలు వురు సీనియర్ నాయకులు శనివారం రాజీ నామా చేశారు. కొన్నేళ్లుగా పార్టీ కోసం కష్టపడుతున్నా, కొత్తగా పార్టీలో చేరిన వారి వల్ల త మకు స్థానం లేకుండా పోయిందని తెలిపారు. పార్టీకి రాజీనామా చేసిన వారిలో గుడిమల్ల వెంకటేశం, దుర్గం లాజర్, చంద్రయ్య, శ్రీను, సంతోష్, లింగయ్య, తిరుపతి, అశోక్, రామన్న, లక్ష్మణ్‌నాయక్, రాజ్యానాయక్, ప్రభాకర్, బానేష్ తదితరులు ఉన్నారు.

అభివృద్ధి చేసే అవకాశం ఇవ్వండి



మాట్లాడుతున్న దుర్గం అశోక్



ఆర్‌కేపీలో బజ్జీలు వేస్తున్న దుర్గం అశోక్

- చెన్నూర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం అశోక్

భీమారం: చెన్నూరు నియోజకవర్గం అభివృద్ధి కోసం అవకాశం కల్పించాలని చెన్నూర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం అశోక్ ప్రజలను కోరారు. శనివారం మండల కేంద్రానికి వచ్చిన సందర్భంగా కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం పేదలకు అన్యాయం చేసిం దని, పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేయడం లో విఫలమైందని ఆరోపించారు. చెన్నూరు నియో జకవర్గంలోని పలు మండలాల్లో ఇప్పటికీ డబుల్ బెడ్ రూంలు కేటాయించలేదన్నారు. దళితబంధు పథకం కూడా సక్రమంగా అందించలేదన్నారు. పేదలకు కొత్త రేషన్ కార్డులు కూడా మంజూరు చేయలేదని ఆరోపించారు. ఈ సారి తనను ఎమ్మె ల్యేగా గెలిపిస్తే పేదలకు సంక్షేమ ఫలాలు అందేలా చూడటంతో పాటు అన్నిరకాల అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

బజ్జీలేస్తా.. ఓట్లు పడతా

రామకృష్ణాపూర్: పట్టణంలోని సూపర్‌బజార్ ఏరియాలో బీజేపీ చెన్నూర్ నియోజకవర్గ అభ్యర్థి దుర్గం అశోక్ శనివారం సాయంత్రం ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఇంటింటికీ తిరుగుతూ బీజే పీని ఆదరించాలని కోరారు. ఈ ఎన్నికల్లో బడుగు బలహీన వర్గాల వారికే బీజేపీ అత్యధికంగా సీట్లు కేటాయించిందని పేర్కొన్నారు. నాయకులు వేముల అశోక్, కళాధర్‌రెడ్డి, మాసు సత్యనారాయ ణ, శ్రీనివాస్, జంగంపల్లి మల్లయ్య, పాలరాజయ్య తదితరులు పాల్గొన్నారు.

అధికారులూ.. ఇటు చూడరూ..!

మంచిర్యాలటౌన్: స్థానిక ప్రభుత్వ జన రల్ ఆసుపత్రి ఎదుట ఉన్న పెద్ద చెట్టు మూడు నెలల క్రితం భారీ వర్షాలకు వేర్ల తో సహా కింద పడిపోయింది. ఆ చెట్టు కొమ్మలను తొలగించి, కాండంను అలాగే వదిలేశారు. మూడు నెలలుగా ఆసుపత్రి లోపలకు వెళ్లే దారికి అడ్డుగా ఉన్నా, కనీసం దానిని తొలగించడం లేదు. ఆసు పత్రి ఆవరణలో పార్కింగ్ చేసేందుకు స్థలం లేక వాహనదారులు, 108 అం బులెన్సులు ఇబ్బందులు పడుతుంటే, ఇలా కిందపడిన చెట్టు కాండంను రోజుల తరబడి తొలగించక పోవడంపై విమర్శ లు వ్యక్తం అవుతున్నాయి.



మూడు నెలల క్రితం కూలిన చెట్టును తొలగించకుండా వదిలేసిన దృశ్యం

ఆదరించండి.. సేవకుడిలా పని చేస్తా



ఖానాపూర్: పార్టీలోకి ఆహ్వానిస్తున్న జాన్సన్‌నాయక్



జన్నారం: పార్టీలో చేరిన వారితో జాన్సన్ నాయక్

- ఖానాపూర్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్‌నాయక్

ఖానాపూర్: ఎమ్మెల్యేగా ఆదరిస్తే సేవకుడిలా పని చేస్తానని ఖానాపూర్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భుక్యా జాన్సన్‌నాయక్ అన్నారు. శనివారం పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీకి చెందిన కాలేరి జనార్దన్, లాండేరి చందు, గాండ్ల నాగరాజు, తదిత రులు పలువురు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఆయన మాట్లాడుతూ.. పట్టణంలోని చెరువులు, కుం టలను మినీట్యాంకుబాండ్‌గా మారుస్తానన్నారు. ఖానాపూర్‌లో డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, కిశోర్, చంద్రహాస్, లింగన్న, రాకేశ్, రాజే శ్వర్, కళావతి పాల్గొన్నారు.

ఉట్నూర్‌రూరల్: ఎన్నికల ప్రచారంలో భాగంగా రైతు సైకిల్‌పై గడ్డిమోపుతో ఇంటికి వస్తున్న సంద ర్భంగా ఎంపీపీ జైవంత్‌రావు రైతును ఆపి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ప్రజాప్రతినిధు లు, కార్యకర్తలు గ్రామాల్లో పర్యటిస్తూ.. జాన్సన్ నాయక్‌ను గెలిపించాలని కోరుతున్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

జన్నారం: జన్నారం మండలం తిమ్మాపూర్ గ్రామా నికి చెందిన పలువురు యువకులు శనివారం సర్పంచ్ జాడి గంగాధర్ అధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఖానాపూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి జాన్సన్ నాయక్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. ఎన్నికలు అయ్యే వరకు ప్రతీ కార్యకర్త సైనికుడిలా పని చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు చంద్రయ్య, యువకులు పాల్గొన్నారు.

116 కొబ్బరికాయలు కొట్టిన అభిమాని..

జాన్సన్ నాయక్ భారీ మెజార్టీతో గెలవాలని జన్నారం మండలం కలమడుగు గ్రామానికి చెం దిన ఒడేల మనోజ్ వేములవాడలో 116 కొబ్బరి కాయలు కొట్టాడు. ఆయన అభిమానిగా, గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు. సర్పంచ్ కార్తీక్ రావు, గ్రామ పెద్దలు మనోజ్‌ను అభినందించారు.

ఇంద్రవెల్లి: బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తేనే అన్నివ ర్గాలకు న్యాయం జరుగుతుందని పీఏసీఎస్ చైర్మన్ మారుతి డోంగ్రె అన్నారు. శనివారం మండల కేం ద్రంతో కేస్లాగూడలో ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథ కాలను వివరించారు. నాయకులు కోరెంగా సుంక ట్‌రావ్, మీర్జా జీలానిబేగ్, గేడం భరత్, పద్వాల్ గోపాల్‌సింగ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ గెలిస్తే మరిన్ని సదుపాయాలు

- మంచిర్యాల ఎమ్మెల్యే అభ్యర్థి దివాకర్‌రావు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు

శ్రీరాంపూర్: మరోసారి బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తే కార్మికులకు మరిన్ని హక్కులు, సదుపాయాలు కలుగుతాయని మంచిర్యాల బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దివాకర్‌రావు తెలిపారు. ఆర్కే 7 గనిపై శనివారం నిర్వహించిన గేట్ మీటింగ్‌లో కార్మికు లను ఉద్దేశించి మాట్లాడారు. సింగరేణి కార్మికులకు ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక హక్కులు, సదుపా యాలు ఇదివరకే కల్పించాలని గుర్తు చేశారు. నాడు జాతీయ సంఘాలు పోగొట్టిన వారసత్వ ఉద్యో గాలను తిరిగి ఇప్పించారన్నారు. దీని వల్ల నేడు సుమారు 20000 మంది కార్మికుల పిల్లలు వార సత్వ ఉద్యోగాలు చేస్తున్నారన్నారు. కార్మికులకు సమస్య వచ్చినా తక్షణమే ముఖ్యమంత్రి స్పందించి పరిష్కరించారన్నారు. సింగరేణి ప్రైవేటీకరణ కాకుండా కేంద్ర ప్రభుత్వ ఎత్తుగడలను అడ్డు కోవాలంటే, రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఉండా లన్నారు. మరోసారి మంచిర్యాల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిపించాలని కార్మికులను కోరారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్ మల్లయ్య, శ్రీరాంపూర్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, కేంద్ర కమిటీ నాయకులు అన్నయ్య, ఏనుగు రవీందర్ రెడ్డి, బ్రాంచ్ నాయకు లు కానుగంటి చంద్రయ్య, అశోక్, తొంగల రమే ష్, రౌతు సత్యనారాయణ, ల్యాగల శ్రీనివాస్, ఫిట్ సెక్రటరీ మెండే వెంకటి, ప్రతాప్, వంశీకృష్ణ తదిత రులు పాల్గొన్నారు.

మంచిర్యాలటౌన్: మంచిర్యాల బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నడిపెల్లి దివాకర్‌రావు శనివారం పట్టణంలోని 21, 22 వార్డుల్లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. బీఆర్‌ఎస్ పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించి, బీఆర్‌ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. వార్డు కౌన్సిలర్ మెరుగు మహేశ్వరి, నాయకులు గరిగంటి సరోజ, గరిగంటి కొమురయ్య పాల్గొన్నారు.

విశ్వరూప మహాసభకు తరలిన నాయకులు



జిల్లా కేంద్రం నుంచి...



దండేపల్లి: తరలివెళ్తున్న నాయకులు



భీమారం నుంచి తరలివెళ్తున్న నాయకులు

భీమారం/చెన్నూర్/పాతమంచిర్యాల/దండేపల్లి /కోటపల్లి: ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యంగా హైద రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో శనివారం జరిగిన విశ్వరూప మహాసభకు అణగారిన వర్గాల ప్రజలు పలు మండలాల నుంచి పెద్ద ఎత్తున తరలివెళ్లారు. సభకు ముఖ్య అతిథిగా ప్రధాని మోడీ హాజరై మాట్లాడారు. వెళ్లినవారిలో జిల్లా కేంద్రం నుంచి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చెన్నూరి సమ్మయ్య పాల్గొనగా, కోటపల్లి నుంచి ఎమ్మార్పీఎస్ ఇన్‌ఛార్జి శ్రీనివాస్, తుంగ రమేశ్, ఎల్కటూరి రవీందర్, బెజ్జల ఆనంద్ పాల్గొన్నారు. చెన్నూర్ నుంచి ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ మం త్రి మల్లేశ్, జిల్లా నాయకులు చకినారపు మల్లేశ్, వేముల రమేశ్, రాసపాక మల్లేశ్, మంద రవి, భీమారం నుంచి ఎమ్మార్పీఎస్ నాయకులు సత్య నారాయణ, తగరం మొండయ్య, మంథెన రాజబాపు ఉన్నారు.

పంట రక్షణగా చీరెలు..!

భీమిని: పత్తి పంటను కాపాడేం దుకు రైతులు అష్టకష్టాలు పడుతు న్నారు. భీమిని మండలంలో చేతికి వచ్చిన పత్తి పంటను పశువులు, అడవి పందుల బారిన పడకుండా కాపాడుకునే క్రమంలో కొంతమం ది రైతులు చేను చుట్టూ చీరెలు కట్టి పంటను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు.

